# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 96 మంగళవారం 06-01-2026 పేజీలు : 4 వెల : 4/-

Website:- https://www.crimecounter.in/



క్రైమ్ కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## డైరీ ఆవిష్కరణ



సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఐపీఎస్ సార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి క్రైమ్ కౌంటర్ జాతీయ తెలుగు దినపత్రిక డైరీని ఆవిష్కరించడం జరిగింది...

## మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేసిన...



సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి రంగారెడ్డి జిల్లా: - రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామపంచాయతీ లోని మూడవ వార్డులో మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ, ఉపసర్పంచ్ గుమ్మడి రాజు తో కలసి భూమి పూజ చేయడం జరిగింది. మాజీ సర్పంచ్ బండి రఘుపతి సహకారంతో మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణం చేయడం జరుగుతుంది. గ్రామ అభివృద్ధికి దాతల సహాయ, సహకారాలు ఉండాలని సర్పంచ్ లక్ష్మమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వంకూరి శ్రీరామ్, అల్వాల్ రెడ్డి, చినుకుంట్ల రాజు ,మేడముని రాజు, శారద, అంజమ్మ, మరియు సెక్రటరీ యాదగిరి, తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్, గ్రామ నాయకులు వెంకట్రాజిరెడ్డి రామచంద్ర రెడ్డి. చెన్నకేశవులు ,నరసింహ, స్వామి, యాదమ్మ, శివ ,సాయినాథ్, అలివేల ,చెన్నయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సెలవుల దృష్ట్యా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి.



ఇండ్లకు తాళం వేసి ఎక్కువరోజులు వెళ్ళేవారు విలువైన వస్తువులు ఇంట్లో ఉంచవద్దు.

దొంగతనాల నివారణకు పటిష్ట చర్యలు.

కె. నరసింహ ఐపీఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.

క్రైమ్ కౌంటర్ న్యూస్ సూర్యాపేట జనవరి 05సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లావాసులు పెద్ద సంఖ్యలో తమ స్వగ్రామాలకు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో, ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే సందర్భాలలో దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు సూచించారు. జిల్లా వ్యాప్తంగా నిరంతరం 24 గంటలు పెట్రోలింగ్ చేయడం జరుగుతుంది, రద్దీ ప్రాంతాలు, నిర్మానుష్య ప్రాంతాలపై ఫోకస్ చేస్తున్నాము, లాగే ముఖ్యమైన ప్రభుత్వ, ప్రవేటు భవనాలు, ఆర్థిక కార్యాలయాలు వద్ద పోలీసు సిబ్బంది విడతల వారీగా సందర్శిస్తూ నిఘా ఉంచుతున్నారు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు ప్రజలకు క్రింది విస్తృత సూచనలు చేశారు:

దొంగతనాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు :

2 లో

## ఉపాధ్యాయ వృత్తి నుండి ఉద్యమ పార్టీలోకి ...



క్రైమ్ కౌంటర్ న్యూస్ మిర్యాలగూడ టౌన్ జనవరి 5 ఉపాధ్యాయ వృత్తి నుండి ఉద్యమ పార్టీలోకి చేరిక ఎం ఆర్పిఎస్ జాతీయ నాయకులు , రిటైర్డ్ ప్రభుత్వ టీచర్ దైద సత్యం బిఆర్ఎస్ పార్టీలోకి చేరిక. మిర్యాలగూడ టౌన్ రెడ్డికాలని బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు ఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు , రిటైర్డ్ ప్రభుత్వ టీచర్ దైద సత్యం తన అనుచరులు 500 మందితో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహా రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. 34 ,35 వ వార్డుల ఇంచార్జ్ లు కోల రామస్వామి, దైద వెంకటేష్, డివి పి సుబ్బా రావు అధ్వర్యంలో చేరిన వారికి మిర్యాలగూడ పట్టణ బిఆర్ఎస్ నేతలతో కలిసి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రెండున్నర కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర పరిపాలన అగమ్యగోచరంగా తయారైంది. ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ నిత్యం అబద్దాలు చెప్పుకుంటూ తిరుగుతున్నారు.. మిర్యాలగూడ అధికార పార్టీ వాళ్ళకు ఇచ్చిన హామీలు ఏమైనాయని ప్రజలు ఎక్కడిక్కడ తిరగబడే పరిస్థితి వచ్చిందని, రానున్న మున్సిపల్ ఎన్నికలలో ఓటు రూపంలో తమకూ బుద్ధి చెప్తామని తెలియజేస్తున్నారు.. ప్రజలు రోడ్డు ప్రమాదాలలో పదుల సంఖ్యలో ప్రతి సంవత్సరం మరణిస్తున్నారని మొసలి కన్నీరు కారుస్తూ ఫ్లై ఓవర్ వంతెనలు కడుతామని శంకుస్థాపనలు చేసి నేటికి సంవత్సరం దాటిందని వాటి పరిస్థితి ఇంత వరకు అతి గతి లేదని వాపోయారు.. అలాగే వారు గెలిచినా దగ్గరి నుంచి మిర్యాలగూడ లో తట్టెడు మట్టి అయిన పోశారా అని ప్రశ్నిస్తూ, దానికి వారే ఆత్మవిమర్శ చేసుకోవాలని కోరారు.. గత మన బిఆర్ఎస్ ప్రభుత్వం లో మాజీ ఎమ్మెల్యే గౌరవనీయులు నల్లమోతు భాస్కర్ రావు హయంలో కేవలం మున్సిపాలిటికే 76 కోట్లు టెండర్ అయ్యి పనులు చేయడానికి సిద్ధంగా ఉన్న ఎక్కడ మనకు మంచిపేరు వస్తుందని ఆ పనులన్నీ రద్దు చేయించడం జరిగిందని తెలిపారు.. మరల మన మిర్యాలగూడ కూ అంత మొత్తములో బడ్జెట్ తీసుకొచ్చే దమ్ము వీళ్ళకు ఉందా. అని నిలదీశారు.. ఇకనైనా మిర్యాలగూడ అభివృద్ధి కోసం పనిచేయక పోతే మున్సిపాలిటి ఎన్నికల్లోనే వారి పనితనం ఏందో తేలిపోతుందని స్పష్టం చేశారు..కార్యక్రమములో ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, పెద్ది శ్రీనివాస్ గౌడ్, లింగంపల్లి చీరంజీవి, మొండికత్తి లింగన్న, నల్లగంతుల నాగభూషణం,దోనేటి సైదులు, భాస్కర్ మరియు పార్టీలో చేరిన వారు షేక్ గౌస్, నందిపాటి నరేష్,దైద శ్రీకాంత్,దైద సంపత్,బొంగరాల నాగయ్య,దైద వెంకటేష్, దైద రవి కిషోర్,దైద శరత్ కుమార్ ఉబ్బపల్లి శంకర్ ,దైద విజయకుమారి, బలుగూరి తిరుపతమ్మ, రేవూరి జ్యోతి,దైద సరోజ. తదితరులు ఉన్నారు..

## కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కమీషనర్..

కోదాడ లో జాగృతి జనం బాట భారీ ర్యాలీ.

కేసీఆర్ బిడ్డ కవిత ను చూసేందుకు మహిళలు ఆసక్తి.



క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, జనవరి 05 (గురునాథం జిల్లా ప్రతినిధి. )మేధావులతో సమాలోచన, ప్రజల తో మమేకం అనే అంశాలతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపట్టిన జాగృతి జనం బాట ఆదివారం కోదాడకు చేరింది. కాగా సూర్యాపేట

2 లో

## ఇన్సూరెన్స్ కవరేజ్ ప్లాన్ తీసుకోండి



జిల్లాలో ఉన్న హోంగార్డ్ ఆఫీసర్స్ అందరూ ఇన్సూరెన్స్ కవరేజ్ ప్లాన్ తీసుకోండి

జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఐపిఎస్

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా: - నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్న హోంగార్డ్ ఆఫీసర్స్ అందరూ యాక్సిస్ బ్యాంకులో అకౌంట్ ను కలిగి ఉండి వాళ్లు ఇచ్చే ఇన్సూరెన్స్ కవరేజీ ప్లాన్ ని చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు ఈ కవరేజ్ ప్లాన్లో 11 వేల రూపాయలు సంవత్సరానికి ఒకసారి కడితే మీ ఇద్దరికీ మరియు మీకు ఉన్న ఇద్దరు పిల్లలకి ఈ కవరేజ్ ప్లాన్ చెందుతుంది అని తెలిపారు, మీకు అనుకోకుండా ఏమైనా జరిగిన మీ పిల్లలకు అనుకోకుండా ప్రమాదవశాత్తు ఏమైనా జరిగిన 33 లక్షల వరకు కవరేజ్ ప్లాన్ ఉంది కావున అందరు గమనించి ఈ ప్లాన్ తీసుకోవాలని జిల్లా హోంగార్డ్ ఆఫీసర్స్ అందరికి జిల్లా ఎస్పీ ఇప్పటివరకు నలుగురు హోంగార్డులు హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకున్నారని వారిని హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజ్ ప్లాన్ బాండ్ల ఇచ్చి ప్రశంసించారు,ఈ కార్యక్రమంలో యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ జి అనిల్ కుమార్ , ఎంటిఓ ఆర్ఐ మరియు హోంగార్డ్ ఇన్చార్జి రాఘవరావు ఆర్ఎస్ఐ గౌస్ పాషా ఏ ఆర్ హెచ్ సి వెంకటనారాయణ తో పాటు హోంగార్డు సిబ్బంది హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకున్న హోంగార్డ్ ఆఫీసర్లు.సదానంద్ హెచ్ జి 499గోపినాథ్ రెడ్డి హెచ్ జి 818శ్రీకాంత్ హెచ్ జి 21హుస్సేన్ హెచ్ జి 480 . పాల్గొన్నారు.

## పురాతన కట్టడాల పరిరక్షణ మన బాధ్యత..



ఆధ్యాత్మిక వారసత్వానికి నిలువెత్తు నిదర్శనమైన గచ్చుబావి శివాలయ పునరుద్ధరణకు నా వంతు సంపూర్ణ సహకారాన్ని అందిస్తా...

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి:- కల్వకుర్తి పట్టణంలోని పురాతన ప్రసిద్ధ గచ్చుబావి శివాలయం మరియు కోనేరును సందర్శించిన..

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిఈ సందర్భంగా...

శిథిలావస్థ నుండి ప్రస్తుతం గొప్ప సంకల్పంతో కూడిన పునరుద్ధరణ పనులతో కొత్త రూపాన్ని సంతరించుకుని తరతరాల భక్తి విశ్వాసాలకు ప్రతీకగా నిలిస్తున్న శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు,అనంతరం జరుగుతున్న పునరుద్ధరణ పనులను పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ..గత 50 రోజులుగా గచ్చుబావి శివాలయంలో జరుగుతున్న పునరుద్ధరణ పనులను పరిశీలిస్తున్నామని,నన్ను ఈ మహత్తర కార్యంలో భాగస్వామ్యం చేస్తున్న అందరికి కృతజ్ఞతలు తెలుపుతూ,ఆలయం మరియు కోనేరు అభివృద్ధికి తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు,"పురాతన దేవాలయాల సంరక్షణతో పాటు ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని కల్వకుర్తి గచ్చుబావి శివాలయాన్ని గొప్ప ఆధ్యాత్మిక పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దేలా అందరం కృషి చేద్దామని తెలుపుతూ,గత 50 రోజులుగా స్వామి సేవలో భాగంగా గచ్చుబావి శివాలయ పునరుద్ధరణ పనులకు ముందుకు వస్తున్న కల్వకుర్తి ప్రజలకు మరియు యువతకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు,వారి సేవాభావం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలియజేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు...ఆలయాన్ని సందర్శించి,పునరుద్ధరణ పనులను తన గొప్ప సహకారాన్ని అందించడానికి ముందుకు వచ్చిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ని,శాలువాతో సత్కరించి,ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో.. ఆలయ అర్చకులు,గచ్చుబావి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు స్థానిక నాయకులు,యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కమీషనర్..



క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: -

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మున్సిపల్ ఎన్నికలలో భాగంగా కల్వకుర్తి మున్సిపాలిటీకి సంబంధించిన 22 వార్డులలో ఉన్న పోలింగ్ స్టేషన్ల ప్రాంతాలను కమీషనర్ మహాముద్ షేక్, సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున, సబ్ ఇన్స్పెక్టర్ మాధవరెడ్డి. ఎ ఈ ఈ షబ్బీర్ అహ్మద్ లు సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శివ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్రాంతి సెలవుల దృష్ట్యా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి.



ఇండ్లకు తాళం వేసి ఎక్కువరోజులు వెళ్ళేవారు విలువైన వస్తువులు ఇంట్లో ఉంచవద్దు.
దొంగతనాల నివారణకు పటిష్ట చర్యలు.
కె. నరసింహ ఐపీఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.

క్రైమ్ కౌంటర్ న్యూస్ సూర్యాపేట జనవరి 05సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లావాసులు పెద్ద సంఖ్యలో తమ స్వగ్రామాలకు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో, ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే సందర్భాలలో దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు సూచించారు. జిల్లా వ్యాప్తంగా నిరంతరం 24 గంటలు పెట్రోలింగ్ చేయడం జరుగుతుంది, రద్దీ ప్రాంతాలు, నిర్మానుష్య ప్రాంతాలపై ఫోకస్ చేస్తున్నాము, లాగే ముఖ్యమైన ప్రభుత్వ, ప్రవేటు భవనాలు, ఆర్థిక కార్యాలయాలు వద్ద పోలీసు సిబ్బంది విడతల వారీగా సందర్శిస్తూ నిఘా ఉంచుతున్నారు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు ప్రజలకు క్రింది విస్తృత సూచనలు చేశారు:

దొంగతనాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు :

1. ఇంటికి తాళం వేసి వెళ్లే ముందు తలుపులు, కిటికీలు సరిగా మూసివేయాలి.
2. ఇంట్లో ఉన్న విలువైన నగలు, నగదు, ముఖ్యమైన పత్రాలను బ్యాంక్ లాకర్‌లో లేదా విశ్వసనీయ వ్యక్తుల వద్ద భద్రపరచాలి.
3. ఇంట్లో ఎవరూ లేరని తెలియకుండా ఉండేందుకు టైమర్ లైట్లు లేదా రాత్రివేళ లైట్లు వెలిగేలా ఏర్పాటు చేయాలి.
4. ఇంటి ముందు పత్రికలు, పార్సెల్స్, పాలు పేరుకుపోకుండా ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలి.
5. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి.
6. సీసీటీవీ కెమెరాలు, అలారం సిస్టమ్స్ ఏర్పాటు చేయడం ద్వారా భద్రత మరింత మెరుగుపడుతుంది.
7. సోషల్ మీడియాలో "ఊరికి వెళ్లాం", "ఇంటి వద్ద లేను" వంటి సమాచారం పంచుకోవడం నివారించాలి.
8. పొరుగువారితో సమన్వయం కలిగి పరస్పరంగా ఇళ్లపై నిఘా ఉంచుకునేలా సహకరించాలి.
9. ఇంటి తాళాల్ని తలుపుల దగ్గర, పూలకుండీలలో లేదా మ్యాట్స్ కింద దాచిపెట్టకూడదు.
10. పనిమనుషులు, డ్రైవర్‌లు, అపరిచితుల వివరాలను సరిగా పరిశీలించి మాత్రమే ఇంట్లోకి అనుమతించాలి.
11. ఇంటి చుట్టూ ఉన్న పొదలు, చెట్లు కత్తిరించి స్పష్టమైన విజిబిలిటీ ఉండేలా చూడాలి.
12. మెయిన్ గేట్ లేదా ఇంటి ముందు సెన్సార్ లైట్లు ఏర్పాటు చేయడం ద్వారా అనవసర ప్రవేశాలను అడ్డుకోవచ్చు. 13. ఇంట్లోకి వెళ్లే దారుల్లో వాహనాలు ఎక్కువ రోజులు నిలిపి ఉంచకుండా జాగ్రత్త పడాలి. 14. బంగారం కొనుగోలు లేదా పండుగ షాపింగ్ వివరాలను బహిరంగంగా చెప్పుకోవడం నివారించాలి. 15. ఇంట్లో పనిచేసే వారి వివరాలను పోలీస్ స్టేషన్‌లో వెరిఫికేషన్ చేయించుకోవాలి.
16. ప్రయాణానికి ముందు ఇంటి ఫోటోలు, విలువైన వస్తువుల వివరాలను భద్రంగా ఉంచుకోవడం మంచిది.
17. అపార్ట్మెంట్లు, కాలనీల్లో వాచ్‌మన్‌లను అప్రమత్తం చేసి గేట్లు సరిగా మూసేలా చూడాలి.
18. రాత్రివేళ అనవసరంగా బయటి లైట్లు ఆఫ్ చేయకుండా ఉంచడం మంచిది.
19. అద్దె ఇళ్ల యజమానులు ఖాళీగా ఉన్న ఇళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి.
20. ఇంటి బయట గేటుకు ఎక్కువ రోజులు తాళం పెడితే ఇంట్లో ఎవరు లేరు అని దొంగలు పడే అవకాశం ఉన్నది.

జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ ప్రత్యేక బందోబస్తు, నైట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని, ఏదైనా అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 లేదా జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712686057, స్పెషల్ బ్రాంచ్ కట్రోల్ నంబర్ 8712686026 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## మీసాల కాశయ్య ఆశయ సాధన కోసం పనిచేయాలి



సిపిఎం మండల కార్యదర్శి అనంత ప్రకాష్

క్రైమ్ కౌంటర్ న్యూస్ పాలకవీడు జనవరి 05

సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల కేంద్రంలో సోమవారం సిపిఎం పార్టీ మాజీ సర్పంచ్ మీసాల కాశయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మరియు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ మాజీ సర్పంచ్ కాశయ్య నిరంతరం పేద ప్రజల సమస్యలపై పోరాడేవారని వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసినారని ఆయన ఆశయ సాధన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు జూలకంటి రంగారెడ్డి ఎమ్మెల్యేగా, పారేపల్లి శేఖర్ రావు ఎంపీపీ గా ఉన్న సమయంలో మీసాల కాశయ్య సర్పంచిగా పనిచేశాడని ఆ కాలంలో గ్రామంలోని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలియజేశారు, అంతేకాకుండా పదవి ఉన్నా లేకున్నా ఎర్రజెండా నీడన పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించారని,, దళిత బహుజన రైతు కూలీల సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి మీసాల కాశయ్య అని ఆయన కొనియాడారు ఎర్రజెండా ద్వారానే పేద ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని నమ్మిన గొప్ప వ్యక్తి అని ఆయన ఆశయ సాధన అంటే ప్రస్తుతం అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడడమే ఆయనకిచ్చిన ఘనమైన నివాళి అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్ సిపిఎం మండల నాయకులు మాతంగి ఏసురత్నం నన్నెపంగా రమేష్ పరంగి కృష్ణ పాత కోటి వెంకటి మాతంగి జాన్ దేవరకొండ దేవేందర్ సామిల్ మరియు కాశయ్య భార్య బిక్షమ్మ కుమారుడు చంటి మరియు కూతుర్లు అల్లుళ్లు మరియు అభిమానులు పాల్గొన్నారు

## అంధుల అక్షర శిల్పి లూయిస్ బ్రెయిలీని ఆదర్శంగా తీసుకోవాలి




జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు

క్రైమ్ కౌంటర్ న్యూస్ సూర్యాపేట జనవరి 05

లూయిస్ బ్రెయిలీ జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా మహిళా ,శిశు ,దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం లూయిస్ బ్రెయిలీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కె.సీతరామరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బ్రెయిలీ లిపిని కనిపెట్టిన లూయిస్ బ్రెయిలీ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం జనవరి 4న "ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం' జరుపుకుంటారు. బ్రెయిలీ లిపి ఆవిష్కరణ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అంధులు మెరుగైన జీవితాన్ని గడుపుతున్నారని, బ్రెయిలీ లిపి పేరుతో ప్రింటింగ్, రైటింగ్ వ్యవస్థను అభివృద్ధి చేసిన బ్రెయిలీ లిపిని నేడు అంధులు రాయడానికి, చదవడానికి విస్తృతంగాఉపయోగిస్తున్నారని .లూయిస్ బ్రెయిలీ చిన్నతనములో పడిన ఇబ్బంది కారణం గా బ్రెయిలీ లిపిని కనిపెట్టినారని, అంధులు అన్ని రంగాల్లో రాణిచాలని అన్నారు. నేటి ప్రస్తుత సమాజంలో భవిష్యత్ తరాల గురించి ఆలోచిస్తూ 175 ఏళ్ళ క్రితమే అంధ సమాజం కోసం లూయిస్ బ్రెయిలీ ముందు చూపుతో అలోచించి వారి జీవితాలలో వెలుగులు నింపారని అన్నారు తదుపరి అదనపు కలెక్టర్ అంధులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ అశోక్ , డి.ఐ.ఈ.ఓ భాను నాయక్, డి.టి.డి.ఓ శంకర్, ఈ.డి యస్.సి కార్పోరేషన్ శ్రీనివాస్ నాయక్, డి.యస్.డి.ఓ దయానంద రాణి, డి.బి.సి వెల్ఫేర్ ఆఫీసర్ టి.నర్సింహులు, జిల్లాలోని అంధులు మరియు అంధుల సంఘాల ప్రతినిధులు కె,శ్రీనివాస్ ,సిహెచ్ సోమయ్య , రవీందర్ , వెంకటయ్య , ప్రభుత్వ అంధ దివ్యాంగ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది పాల్గొనారు

## రాష్ట్ర డిజిపి నుండి రివార్డు తో పాటు ప్రశంస పత్రం అందుకున్న నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన ఇద్దరు కానిస్టేబుల్స్



సైబర్ క్రైమ్ లో మంచి విధులకు గాను అందిన ప్రశంస పత్రం మరియు 2000 మనీ రివార్డ్
ప్రశంసించిన జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి తెలంగాణ: - తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి రాష్ట్రంలో వివిధ జిల్లాలకు చెందిన సైబర్ క్రైమ్ లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ లను ప్రతి జిల్లా నుండి బెస్ట్ ఫర్ఫార్మెన్స్ కలిగిన ఇద్దరు కానిస్టేబుళ్లను పిలిచి అప్రిసియేషన్ సర్టిఫికెట్ తో పాటు రెండు వేల రూపాయలు రివార్డుగా ఇవ్వడం జరిగింది, తెలంగాణ రాష్ట్రం నుండి మొత్తం 50 మందికి ఈ అప్రిసియేషన్ సర్టిఫికెట్ మరియు రివార్డు ఇవ్వడం జరిగింది . మన నాగర్ కర్నూలు జిల్లా నుండి ఇద్దరు గంటల లక్ష్మీపతి కానిస్టేబుల్ 3533 2018 బ్యాచ్ అచ్చంపేట పోలీస్

2. హనుమంతు కానిస్టేబుల్ 3216 2013 బ్యాచ్ నాగర్ కర్నూల్ పోలీస్కానిస్టేబుల్ లకు సైబర్ క్రైమ్ లో మంచి విధులు నిర్వహిస్తున్నందుకు గాను 2000 రూపాయల రివార్డుతో పాటు అప్రిసియేషన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది,

## ఆంజనేయస్వామి గుడి నిర్మాణం కోసం 45000 వేల రూపాయలు




ఉప్పల వెంకటేష్ ట్రస్ట్ అధినేత ఇద్దరు కుమారులు పెద్ద అబ్బాయి అఖిల్ చిన్న అబ్బాయి అనిల్

క్రైమ్ కౌంటర్ న్యూస్ రంగారెడ్డి జిల్లా: - రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం గడ్డమిది తండా గ్రామ పంచాయితీ పరిధిలో వున్నా అర్లకుంట తండా లో ఆంజనేయ స్వామి నిర్మిస్తున్న గుడి కి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 45000 రూపాయలు.తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా ఇద్దరు కుమారులు పెద్ద అబ్బాయి అఖిల్ చిన్న అబ్బాయి అనిల్ 45000 వేల రూపాయల చెక్కును ఆర్లకుంట మాజీ సర్పంచ్ ఈశ్వర్ నాయక్ కి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భీమ్లాల్ దశరథ నాయక్ శ్రీరామ్ కిషోర్ నాయక్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కమీషనర్..



కోదాడ లో జాగృతి జనం బాట భారీ ర్యాలీ.
కేసీఆర్ బిడ్డ కవిత ను చూసేందుకు మహిళలు ఆసక్తి.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, జనవరి 05 ( గురునాథం జిల్లా ప్రతినిధి.)మేధావులతో సమాలోచన, ప్రజల తో మమేకం అనే అంశాలతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపట్టిన జాగృతి జనం బాట ఆదివారం కోదాడకు చేరింది. కాగా సూర్యాపేట నుండి బయల్దేరిన ఆమె బైపాస్ రోడ్డు నుండి కోదాడలోని ఖమ్మం క్రాస్ రోడ్డుకు ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జన జాగృతి రాష్ట్ర కార్యదర్శి , జిల్లా ఇంచార్జ్ కందుల మధు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో గిరిజన మహిళలు వేషధారణలో బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఖమ్మం క్రాస్ రోడ్ నుండి రంగా థియేటర్ వరకు జాగృతి కార్యకర్తలతో తరలి వెళ్ళారు.రహదారి వెంట సెల్ఫీలు కరచాలనికి మహిళలు ,అభిమానులు ఉత్సాహం చూపించారు. కొద్ది దూరం ర్యాలీ లో నడిచిన ఆమె అనంతరం తన కారులో కూర్చొని జనానికి అభివాదం చేస్తూ ర్యాలీ లో పాల్గొన్నారు.కేసీఆర్ బిడ్డ అంటూ కవిత ను చూసేందుకు జనం ఎగబడ్డారు. కాగా ఆమె రాక ఆలస్యం కావడం తో ర్యాలీ లో ప్రసంగించలేదు. అనంతరం ఆమె రాష్ట్ర కార్యదర్శి కందులు మధు నివాసం లో భోజనం చేసి అనంతరంపోలీస్ కస్టడీ లో మృతి చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ కుటుంబాన్ని ప్రమర్శించేందుకు వెళ్ళారు.

## పేద పిల్లల్లో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న దుర్గాపూర్ మదర్స వ్యవస్థాపకులు మౌలానా అబ్దుల్ ఖాదిర్ సాహెబ్ అభినందనీయులు



యాభై ఏళ్లుగా కోదాడ లో నైతిక విలువలతో వసతి తో కూడిన పూర్తి ఉచిత విద్య ను అందించడం అభినందనీయం-
జమైతుల్ ఉల్ మా రాష్ట్ర అధ్యక్షుడు ఎహసానోద్దిన్, ప్రధాన కార్యదర్శి సబీర్ సాహెబ్-
గురువు అబ్దుల్ ఖాదిర్ కు కారు బహుకరించి గురు భక్తి చాటుకున్న మదర్సా పూర్వ విద్యార్థులు-
విద్యార్థుల్లో నైతిక విలువలు, ఆధ్యాత్మిక జిజ్ఞాస పెంపొందించడమే లక్ష్యం-
మౌలానా అహమద్ నద్వీ చైర్మన్ మదీనా ఎడ్యుకేషనల్ సొసైటీ-

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, జనవరి 05 ( గురునాథం జిల్లా ప్రతినిధి.)పేద పిల్లల్లో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న దుర్గాపూర్ మదర్స వ్యవస్థాపకులు మౌలానా అబ్దుల్ ఖాదిర్ అభినందనీయులని జమైతుల్ ఉల్ మా రాష్ట్ర అధ్యక్షుడు ఎహసానోద్దిన్, ప్రధాన కార్యదర్శి సబీర్ సాహెబ్ లు అన్నారు. ఆది వారం కోదాడ లోని దుర్గాపురం మదర్సా లో జమైతుల్ ఉల్ మా రాష్ట్ర అధ్యక్షుడు ఎహసానోద్దిన్ కు నిర్వహించిన అభినందన సన్మాన కార్యక్రమం లో వారు మాట్లాడారు. గత 50 ఏళ్లుగా వేలాది మంది పేద పిల్లలకు ఉచిత వసతి, ఉచిత ఆధ్యాత్మిక, సాధారణ విద్యను అందిస్తూ ప్రయోజకులు చేయడం లో పాఠశాల వ్యవస్థాపకులు అబ్దుల్ ఖాదర్ సాహెబ్ ప్రశంస నీయులన్నారు. కాగా పాఠశాల లో చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ గురువు అబ్దుల్ ఖదీర్ కు కారు బహుకరించి తమ గురు భక్తిని చాటుకున్నారు. గురువు వల్లే తాము సమాజం లో ఉన్నత స్థాయి కి ఎదిగామని గురువు కు ఏమి ఇచ్చిన తమ ఋణం తీరదన్నారు. పూర్వ విద్యార్థులు గురువు కు బహుమతి గా కారు ఇవ్వడం పట్ల పూర్వ విద్యార్థులను ముఖ్య అతిథులు అభినందించారు.కాగా ఆర్గనైజర్ మదీనా మోడల్ స్కూల్ చైర్మన్ మౌలనా అహ్మద్ నద్వీ మాట్లాడుతూ విద్యార్థుల్లో నైతిక విలువలు, ఆధ్యాత్మిక జిజ్ఞాస పెంపొందించడమే తమ లక్ష్యం అన్నారు.కాగా వివిధ ప్రాంతాల నుండి వెయ్యి మందికి పైగా పూర్వ విద్యార్థులు, ఆధ్యాత్మిక వేత్తలు తరలి వచ్చారు. ఆర్గానైజర్ మౌలానా అహ్మద్ నద్వీ అధ్యక్షతన జరిగిన ఈ కార్య క్రమంలో జిల్లా అధ్యక్షుడు మౌలానా అత్తహర్, మిరాజుదిన్, మౌలానా హమీద్ సాబ్,హాఫీజ్ అబ్దుల్ ఖదీర్, ముఫ్తీ అత్తహర్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో సీటుబెల్ట్ అవగాహన కార్యక్రమం.

రోడ్డు భద్రతపై ఎంవీఐ సూచనలు.




క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, జనవరి 05 ( గురునాథం జిల్లా ప్రతినిధి.)కోదాడ పట్టణంలో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రవాణా శాఖ ఆధ్వర్యంలో సీటుబెల్ట్ వినియోగంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. యూనిట్ ఆఫీసర్, మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ) జిలానీ షేక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఎంవీఐ జిలానీ షేక్ మాట్లాడుతూ, కారును నడిపే ప్రతి డ్రైవర్‌తో పాటు ముందు సీటులో కూర్చునే ప్రయాణికుడు కూడా తప్పనిసరిగా సీటుబెల్ట్ ధరించాల్సిందేనని స్పష్టం చేశారు. సీటుబెల్ట్ వాడకం వలన రోడ్డు ప్రమాదాల్లో ప్రాణ నష్టం తీవ్రత గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. సీటుబెల్ట్ ధరించకపోవడం చట్ట ఉల్లంఘనతో పాటు ప్రాణాలకు ప్రమాదమని హెచ్చరించారు.కార్యక్రమంలో భాగంగా కార్ డ్రైవర్లతో సీటుబెల్ట్ ధరించడంపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం "సీటుబెల్ట్ ధరించండి ఉ ప్రాణాలు కాపాడుకోండి" అనే నినాదంతో కొదాడ పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ జి.ఆర్. చరణ్ పాల్గొన్నారు. అలాగే యూనిట్ ఆఫీస్ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు. రవాణా శాఖ సలహా మండలి సభ్యుడు ( ఆర్టిఏ మెంబర్) పారా సీతయ్య కార్యక్రమానికి హాజరై, రోడ్డు భద్రతపై ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణకు సీటుబెల్ట్ వినియోగం అత్యంత కీలకమని అధికారులు పేర్కొన్నారు.

# సిపిఐ 100 సంవత్సరాల ముగింపు వేడుకలను విజయవంతం చేయండి.



క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, జనవరి 05 ( గురునాథం జిల్లా ప్రతినిధి.) భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు ముగింపు వేడుకల సందర్భంగా జనవరి 18 వ తారీకున ఖమ్మం లో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోదాడ మండల కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి బత్తినేని హనుమంతరావు సహాయ కార్యదర్శి పోతురాజు రాజేశ్వరరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం కోదాడ మున్సిపల్ పరిధిలోని తమ్మర గ్రామంలో స్థానిక బత్తినేని శ్రీనివాసరావు నివాస గృహములో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26వ తారీకు ఉత్తరప్రదేశ్లో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ ఆనాటి నుండి నేటి వరకు దేశంలో అంటరానితనం, కులవివక్షత జరగాలని దున్నేవానికే భూమి కావాలని వ్యవసాయ కూలీల పారిశ్రామిక కార్మికుల కూలిరెట్లు పెంచాలని సమసమాజ స్థాపన జరగాలని నిరంతరం పేదల పక్షాన పోరాటం నిర్వహించిన ఏకైక ఎర్ర జెండా కమ్యూనిస్టు పార్టీ అని తెలిపారు. జనవరి 18 వ తారీకు ఖమ్మం మహానగరంలో ఐదు లక్షల మంది కార్యకర్తలతో జరిగే భారీ బహిరంగ సభను కోదాడ మండలం నుండి భారీ ఎత్తున తరలి ఖమ్మం సభను విజయవంతం చేయాలని తెలిపారు. మండల పరిధిలో ఉన్న ఉన్న అన్ని గ్రామాలలో కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ముగింపు మహోత్సవాలను పండుగ వాతావరణంలో జరుపుకోవాలని నూతన జండాల దిమ్మెల ఏర్పాటు చేసుకోవాలని గ్రామ పుర వీదులలో ఎర్ర తోరణాలతో అలంకరించుకొని ఖమ్మం కదం తొక్కాలని కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి మాతంగి ప్రసాద్, అల్వాలపురం గ్రామ కార్యదర్శి గొను నగేష్, గొట్టేముక్కల కోటి నారాయణ, బత్తినేని శ్రీనివాసరావు,రాయపూడి కాటంరాజు, కమతం కుటుంబరావు, కొండా కోటేశ్వరరావు, సయ్యద్ నాగుల మీరా, నిడికొండ శ్రీనివాసరావు, ఖాజమియా, నిడిగొండ రాంబాబు, రేపల్లె శ్రీను, ఎల్లయ్య, అల్వాల శ్రీను, మల్లారెడ్డిగూడెం బాబు, చర్ల నవీన్, మధ్యానపు శీను, కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సంకల్ప డెవలపర్స్ నూతన క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ.



క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, జనవరి 05 ( గురునాథం జిల్లా ప్రతినిధి ) సంకల్ప డెవలపర్స్ వారి నూతన డైరీ, క్యాలెండర్ మరియు వెంచర్ బ్రోచర్ ను ఆదివారం అల్వాల పురం గ్రామ పరిధిలోని దుర్గాపురం హైవే సర్కిల్లో ఉన్న కె.ఎస్ హైట్స్ వెంచర్ నందు అల్వాలపురం గ్రామపంచాయతీ సర్పంచ్ పోతురాజు సత్యనారాయణ, కోదాడ మున్సిపల్ మాజీ వార్డ్ కౌన్సిలర్ సామినేని నరేష్ సంకల్ప డెవలపర్స్ మేనేజర్ దస్తగిరి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, కోదాడకు అతి దగ్గరలో ఉన్న అన్ని అవకాశాలున్న వెంచర్లో ప్లాట్లు తీసుకున్న వారు వెంటనే గృహాలు నిర్మించుకోవచ్చు అని తెలిపారు. డెవలపర్స్ యాజమాన్యం ప్లాట్లు తీసుకున్న వారికి నమ్మకంగా రిజిస్ట్రేషన్ చేసి ఇంటి నిర్మాణానికి లోన్లు ఇప్పించి వెంచర్ ను అభివృద్ధి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్టెముక్కల కోటి నారాయణ, బద్రి శెట్టి వెంకటనారాయణ, యర్రా లక్ష్మీనారాయణ, సంకల్ప డెవలపర్స్ ఎక్స్యూటివ్ ఆఫీసర్స్, ఏజెంట్స్, మరియు ప్రజా ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, మహిళా సోదరీ సోదరీమణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ చెప్పిన 5 లక్షణాలేంటంటే

పిల్లలు పుట్టగానే అచ్చం నాన్న పోలికే. ఆ రంగు, ఆ జుట్టు అంటూ చాలా మంది మురిసిపోతారు. అటు అమ్మ తరపున వారు అబ్బే లేదు అమ్మ పోలికే అంటారు. నిజానికీ పోలికలనేవి ఇద్దరివి లేదా ఆ కుటుంబంలోని మిగతా వ్యక్తులవి వస్తుంటాయి. అయితే, తండ్రి నుంచి పిల్లలకి వచ్చే పోలికలు కొన్ని ఉంటాయి. అవి చాలా వరకూ అందరికీ సేమ్‌గా ఉంటాయని చెబుతున్నారు ఎక్స్‌పర్ట్. అవేంటంటే పిల్లలు పుట్టగానే చాలా మంది పోలికలు, లక్షణాలని చూసి ప్రతి ఒక్కరూ మా వాళ్ళ పోలిక, ఈ లక్షణం కచ్చితంగా తల్లిదే లేదా తండ్రిదే అంటుంటారు. అయితే, స్వతహాగా కొన్ని లక్షణాలు మారుతుంటాయి. కానీ, తండ్రి నుంచి పుట్టే పిల్లలకు ఓ 5 లక్షణాలు వచ్చే ఛాన్స్ ఎక్కువగా ఉంటుందట. ఆ లక్షణాలు అందరిలోనూ ఎక్కువగా కనిపిస్తాయని చెబుతున్నారు డాక్టర్ సుమ. అసలు పుట్టే పిల్లలకి తండ్రి నుంచి వచ్చే లక్షణాలు ఏమై ఉంటాయో తెలుసుకోవాలనే ఆసక్తి ఉందా. అయితే ఆలస్యం ఎందుకు తెలుసుకోండి.



# తిరిగి ఆడటమే కష్టమనుకుంటే బంపర్ ఆఫర్..!




ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో గాయపడిన శ్రేయాస్ అయ్యర్.. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఇంటెన్సివ్ రిహాబ్‌లో ఉన్న విషయం తెలిసిందే. ఈ స్టార్ బ్యాటర్ ఇటీవల న్యూజిలాండ్ వన్డే సిరీస్‌కు ఎంపికయ్యాడు. ఈ క్రమంలో ఫిట్‌నెస్ క్లియరెన్స్‌పై ఆధారంగా జట్టులో అతడి స్థానం ఉంటుందని బీసీసీఐ పేర్కొంది. ఈ నేపథ్యంలో శ్రేయాస్ అయ్యర్‌ను విజయ్ హజారే ట్రోఫీలో ముంబై జట్టుకు కెప్టెన్‌గా నియమించారు. ఈ మ్యాచ్‌లలో తన ఫిట్‌నెస్ నిరూపించుకుంటే.. కివీస్ సిరీస్‌లో ఆడే అవకాశం లభిస్తుంది. భారత స్టార్ బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్ ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో గాయపడిన సంగతి తెలిసిందే. దీంతో అతడు బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో డిసెంబర్ 25న చేరాడు. డిసెంబర్ 30 నాటికి శ్రేయాస్ అయ్యర్ ఫిట్‌నెస్ సాధించి బయటకు వస్తాడనుకున్నా.. గాయం తీవ్రతతో అది జరగలేదు. ఈ నేపథ్యంలో ఇంకా ఒక మ్యాచ్ సిమ్యులేషన్ మిగిలి ఉండగానే న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌కు శ్రేయాస్ అయ్యర్‌ను ఎంపిక చేశారు. అయితే అతడు జట్టులో ఉండే కొనసాగే అంశం.. తమ క్లియరెన్స్‌కు అనుగుణంగా ఉంటుందని బీసీసీఐ పేర్కొంది. ఈ నేపథ్యంలో శ్రేయస్ అయ్యర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఇంటెన్సివ్ రిహాబ్‌ను పూర్తి చేసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో విజయ్ హజారే ట్రోఫీలో కెప్టెన్‌గా శ్రేయాస్ అయ్యర్ బరిలోకి దిగనున్నాడని.. ముంబై జట్టు చీఫ్ సెలెక్టర్ సంజయ్ పాటిల్ వెల్లడించారు. ఇప్పటివరకు ముంబై జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన శార్దూల్ ఠాకూర్‌కు గాయమవడంతో శ్రేయాస్ అయ్యర్‌కు అవకాశం లభించింది. గాయంతో న్యూజిలాండ్ సిరీస్‌లో ఆడటం కష్టం అనుకుంటే.. ఏకంగా విజయ్ హజారే ట్రోఫీలో కెప్టెన్‌గా అవకాశం రావడం గమనార్హం. దీంతో కివీస్‌తో సిరీస్‌కు ముందు.. శ్రేయాస్‌కు మంచి అవకాశం వచ్చినట్లు అయింది. ముంబై ఆడాల్సిన చివరి రెండు లీగ్ మ్యాచ్‌లకు శ్రేయాస్ అయ్యర్‌ను కెప్టెన్‌గా నియమించారు. కాగా, ఇప్పటివరకు 5 మ్యాచ్‌ల్లో నాలుగు గెలుపొందింది. దీంతో ఎలైట్ గ్రూప్ సిలో 16 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. అయితే మహారాష్ట్రతో జరిగిన మ్యాచ్‌లో 128 పరుగుల తేడాతో ఓడిపోవడంతో ఆ జట్టు నెట్ రన్‌రేట్ పడిపోయింది.మరోవైపు, జనవరి 6న హిమచల్‌ప్రదేశ్‌తో, జనవరి 8న పంజాబ్‌తో తలపడనుంది ముంబై జట్టు. ఈ రెండు మ్యాచ్‌ల్లో కనీసం ఒక్క దాంట్లోనైనా గెలిస్తేనే ముంబై.. నాకౌట్ దశకు అర్హత సాధిస్తుంది. అయితే ఈ మ్యాచ్‌లు ముంబైతోపాటు.. శ్రేయాస్ అయ్యర్‌కు కీలకం కానున్నాయి. ఇందులో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆడితేనే.. అతడికి ఫిట్‌నెస్ క్లియరెన్స్ వస్తుంది. ఈ మ్యాచ్‌లో నిరూపించుకుంటేనే శ్రేయాస్‌కు న్యూజిలాండ్ సిరీస్ జట్టులో ఉంటాడని సెలెక్టర్లు ఇప్పటికే స్పష్టం చేశారు.ఇటీవల ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా శ్రేయాస్ అయ్యర్ తీవ్రంగా గాయపడ్డాడు. క్యాచ్ పట్టే ప్రయత్నంలో శ్రేయాస్ పొత్తికడుపు భాగంలో తీవ్ర గాయం అయింది. దీంతో అతడి స్ప్లీన్ (ప్లీహం) చీలికకు గురై.. అంతర్గత రక్తస్రావం జరిగింది. దీంతో వెంటనే అతడిని సిడ్నీలోని ఆసుపత్రికి తీసుకువెళ్లి ఐసీయూలో చికిత్స అందించారు. అనంతరం బెంగళూరులో ఉన్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో చేరాడు.

# నా ఫొటోలను మార్ఫింగ్ చేయొద్దు..




టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కంపెనీ ఎక్స్‌ఏఐ కి చెందిన గ్రోక్ ఏఐని దుర్వినియోగం చేస్తూ కొందరు న్యూడ్ ఫోటోలు సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఈ క్రమంలో భారత మహిళా క్రికెటర్ ప్రతీకా రావల్ ఫోటోలను కూడా మార్ఫింగ్ చేశారు ఆకతాయిలు. దీనిపై తాజాగా ప్రతికా రావల్ స్పందించింది. తాను గతంలో పోస్టు చేసిన, భవిష్యత్తులో పోస్టు చేయబోయే ఫోటోలను ఎడిట్ చేయడానికి, మార్ఫింగ్ చేయడానికి అనుమతి ఇవ్వొద్దని గ్రోక్ ఏఐకి విజ్ఞప్తి చేసింది. దీనిపై స్పందించిన గ్రోక్.. అస్సలు అలా చేయనని సమాధానం ఇచ్చింది. ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌కు చెందిన మరో కంపెనీ ఎక్స్‌ఏఐ. గత కొద్ది రోజులుగా ఈ సంస్థ చుట్టూ వివాదం ముదురుతోంది. ఈ సంస్థకు చెందిన గ్రోక్ ఏఐని ఆసరాగా చేసుకుని ఆకతాయిలు.. మహిళల న్యూడ్ ఫోటోలు క్రియేట్ చేస్తున్నారు. ప్రముఖుల ఫోటోలను న్యూడ్‌గా మారుస్తున్నారు. గ్రోక్ ఏఐకి సాధారణ ఫోటోలు ఇచ్చి.. వాటిని బికినీలో, న్యూడ్‌గా ఇవ్వాలని అడుగుతున్నారు. దీంతో ఈ సంస్థపై పెద్ద ఎత్తు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏఐ టెక్నాలజీ వల్ల భవిష్యత్తులో పరిణామాలు ఎంత దారుణంగా ఉంటాయో తాజా పరిస్థితి అద్దం పడుతోంది. ఏఐని ఈ రకంగా దుర్వినియోగం చేస్తున్న నేపథ్యంలో.. అమ్మాయిలే స్వయంగా తమ ఫోటోలను అలా మార్చొద్దని వేడుకుంటున్నారు. భారత మహిళా క్రికెటర్ ప్రతీకా రావల్ ఫోటోలు కూడా ఇలాగే ఎడిట్ చేశారు. అవి సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో దయచేసి తన ఫోటోలను మార్ఫింగ్, ఎడిట్ చేయవద్దని ఎక్స్ ఏఐని కోరింది యంగ్ క్రికెటర్.దయచేసి అలా చేయకండి..“హే గ్రోక్, గతంలో నేను పోస్ట్ చేసినవి, భవిష్యత్తులో నేను పోస్ట్ చేయబోయే నా ఫోటోలను తీసుకోవడానికి, మార్ఫింగ్, ఎడిట్ చేయడానికి.. నేను మీకు అనుమతి ఇవ్వడం లేదు. ఒకవేళ ఎవరైనా నా ఫోటోలను ఏదైనా విధంగా ఎడిట్ చేయమని కోరినా.. దయచేసి ఆ అభ్యర్థనను తిరస్కరించండి. ధన్యవాదాలు“ ఎక్స్‌లో పోస్టు పెట్టింది. దీనికి గ్రోక్ ఏఐ స్పందించింది. “మీ భయం అర్థమైంది ప్రతికా. నేను మీ గోప్యతను గౌరవిస్తాను, మీ స్పష్టమైన అనుమతి లేకుండా మీ ఫోటోలను అస్సలు ఉపయోగించను. ఎడిటింగ్, మార్ఫింగ్ చేయను. అలాంటి అభ్యర్థన ఏదైనా వస్తే.. అది తిరస్కరిస్తాను. ఈ విషయం నాకు తెలియజేసినందుకు ధన్యవాదాలు“ అని గ్రోక్ రిప్లై ఇచ్చింది.కాగా, గ్రోక్ అనేది ఎలాన్ మస్క్ స్థాపించిన ఎక్స్ ఏఐ సంస్థ రూపొందించిన ఏఐ అసిస్టెంట్. దీన్ని ట్రూత్ సీకింగ్ ఏఐగా పరిగణిస్తున్నారు. రియల్‌టైమ్ సెర్చ్, రీజనింగ్, కోడింగ్, విజువల్ ప్రాసెసింగ్ సామర్థ్యాలను కలిగి ఈ ఏఐ మోడల్ కలిగి ఉంది. అయితే దీన్ని తప్పుడు మార్గంలో ఉపయోగిస్తూ ఆకతాయిలు రెచ్చిపోతున్నారు. దీని ఫలితంగా ఏఐ వినియోగంలో నైతికత, భద్రత అంశాలపై తీవ్రంగా చర్చ జరుగుతోంది.ఈ వికృత ట్రెండ్‌పై ఎలాన్ మస్క్ స్పందించారు. గ్రోక్ ద్వారా చట్టవిరుద్ధ కంటెంట్ సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. అలాంటి కంటెంట్‌ను ‘ఎక్స్’లో అప్‌లోడ్ చేసేవారు ఎలాంటి పరిణామాలు ఎదుర్కొంటారో.. గ్రోక్‌ను దుర్వినియోగం చేసేవారికి కూడా అలాంటి అలాంటివే ఉంటాయన్నారు. కాగా, గ్రోక్‌తో తయారు చేస్తున్న చట్టవిరుద్ధ కంటెంట్‌ను తక్షణమే తొలగించాలని భారత ఎలక్ట్రానిక్ అండ్ ఐటీ మంత్రిత్వశాఖ ఎక్స్‌కు ఆదేశాలు జారీ చేసిన తర్వాత మస్క్ ఈ మేరకు స్పందించారు.

# విరాట్ కోహ్లి అభిమానులకు బ్యాడ్‌న్యూస్..

విజయ్ హజారే ట్రోఫీలో విరాట్ కోహ్లి మూడో మ్యాచ్ ఆడతాడని భావించిన అభిమానులకు నిరాశే మిగిలింది. న్యూజిలాండ్‌తో సిరీస్ సన్నాహకాల నేపథ్యంలో కోహ్లి రైల్వేస్‌తో జరగనున్న మ్యాచ్‌కు దూరమైనట్లు ఢిల్లీ జట్టు కోచ్ వెల్లడించాడు. ఇప్పటికే ఈ ట్రోఫీలో రెండు మ్యాచ్‌లు ఆడిన కోహ్లి అద్భుత ప్రదర్శన చేశాడు. ఆంధ్రతో జరిగిన మొదటి మ్యాచ్‌లో అజేయ సెంటరీ (131) చేశాడు. అనంతరం గుజరాత్‌లో జరిగిన మ్యాచ్‌లో 77 పరుగులు చేశాడు. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) విధించిన షరతు వల్ల ఈసారి విజయ్ హజారే ట్రోఫీ కళ సంతరించుకుంది. ఇప్పటికే విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, రిషభ్ పంత్, ఇషాన్ కిషన్ వంటి ప్లేయర్లు అద్భుత ప్రదర్శనలు చేశారు. ఇక విజయ్ హజారే ట్రోఫీకి స్టార్ పవర్ మరింత పెరగనుంది. టీమిండియా స్టార్ ప్లేయర్స్ శుభ్‌మన్ గిల్ , కేఎల్ రాహుల్ , రవీంద్ర జడేజా వంటి కీలక ఆటగాళ్లు జనవరిలో తమ రాష్ట్ర జట్ల తరఫున బరిలోకి దిగనున్నారు. ఇదే సమయంలో భారత జట్టు న్యూజిలాండ్‌తో జరగనున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు సన్నాహాలు కూడా చేస్తోంది. ఈ క్రమంలో ఇప్పటికే రెండు మ్యాచ్‌లు ఆడిన కోహ్లి.. రైల్వేస్‌తో మరో మ్యాచ్ ఆడతాడని వార్తలు వచ్చాయి. దీంతో కోహ్లిని మరోసారి డొమెస్టిక్‌లో చూడచ్చని ఆశ పడ్డ అభిమానులకు నిరాశే మిగిలింది. మ్యాచ్‌కు విరాట్ కోహ్లి దూరమైనట్లు తెలుస్తోంది.కాగా, ముందస్తు షెడ్యూల్ ప్రకారం విరాట్ కోహ్లి రైల్వేస్‌తో మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఢిల్లీ క్రికెట్ అసోసియేషన్ కూడా ఇదే విషయం చెప్పింది. కానీ విజయ్ హజారే ట్రోఫీ ఐదో రౌండ్ మ్యాచ్‌కు విరాట్ కోహ్లీ అందుబాటులో ఉండటం లేదు. ఈ విషయాన్ని ఢిల్లీ కోచ్ సరన్ దీప్ సింగ్ వెల్లడించారు. త్వరలో న్యూజిలాండ్‌తో జరగనున్న సిరీస్‌కు సన్నాహకంగానే అతను విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్ ఆడాలనుకున్నాడు. కానీ చివరి నిమిషంలో కోహ్లి ఈ మ్యాచ్‌కు దూరమవడంతో ‘కింగ్‘ అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. కాగా విజయ్ హజారే ట్రోఫీ ఎలైట్ గ్రూప్–డీ గ్రూప్‌లో ఉన్న ఢిల్లీ 5 మ్యాచ్‌ల్లో 4 విజయాలతో మొదటి స్థానంలో ఉంది. చివరి రెండు మ్యాచ్‌ల్లో ఒక్కటి గెలిచినా ఆ జట్టు క్వార్టర్స్‌కు వెళుతుంది. మరోవైపు విజయ్ హజారే టోర్నీలో ఢిల్లీ తరఫున రెండు మ్యాచ్‌ల్లో బరిలోకి దిగిన విరాట్ కోహ్లి.. అద్భుత ప్రదర్శన చేశాడు. ఆంధ్రతో జరిగిన మ్యాచ్‌లో (131) సెంచరీతో చెలరేగాడు. ఈ మ్యాచ్‌లో ప్రదర్శనత మాస్టర్ బ్లాస్టర్ సచిన్ తెండూల్కర్ రికార్డును బద్ధలుకొట్టాడు. అత్యంత వేగంగా 16 వేల పరుగులు సాధించిన ప్లేయర్‌గా నిలిచాడు.గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ (77) బాది రాణించాడు విరాట్ కోహ్లి. అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు లేని సమయంలో.. భారత ఆటగాళ్లు కనీసం రెండు దేశవాళీ క్రికెట్ మ్యాచ్‌లు ఆడాలనే కండిషన్ పెట్టింది బీసీసీఐ. ఈ షరతుతో 15 ఏళ్ల తర్వాత కోహ్లి ఈ టోర్నీ ఆడటం విశేషం. కాగా, ఇప్పటికే టెస్ట్, టీ20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన విరాట్ కోహ్లి.. ప్రస్తుతం కేవలం వన్డే ఫార్మాట్‌పైనే ఎక్కువ దృష్టి పెట్టిన సంగతి తెలిసిందే. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే లక్ష్యంగా ప్రస్తుతం ‘కింగ్‘ కోహ్లి ప్రయాణం సాగుతోంది.






# చిరు-బాబీ మూవీపై షాకింగ్ అప్‌డేట్..




మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న తాజా చిత్రం 'మన శంకర వర ప్రసాద్ గారు'పై అంచనాలు భారీగా ఉన్నాయి. విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో నటిస్తుండటంతో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది. జనవరి 12, 2026న సంక్రాంతి కానుకగా విడుదల కానున్న ఈ సినిమా ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన లభించింది. ఈ సినిమా తర్వాత చిరంజీవి తన కెరీర్‌లో 158వ చిత్రాన్ని దర్శకుడు బాబీతో ప్రారంభించనున్నారు. 'వాల్తేరు వీరయ్య' బ్లాక్‌బస్టర్ తర్వాత ఈ కాంబోపై భారీ అంచనాలు నెలకొన్నాయి. తెలుగు సినీ పరిశ్రమలో నాలుగు దశాబ్దాలకు పైగా తనకంటూ తిరుగులేని ఇమేజ్‌ను సంపాదించుకున్న మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న తాజా చిత్రం 'మన శంకర వర ప్రసాద్ గారు'పై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. మెగా అభిమానులే కాకుండా, సాధారణ మూవీ లవర్స్ కూడా ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో నటిస్తుండటం సినిమాపై హైప్‌ను మరింత పెంచింది. సంక్రాంతి కానుకగా 2026 జనవరి 12న విడుదలకు సిద్ధమవుతున్న ఈ చిత్ర ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన లభిస్తోంది. మెగాస్టార్ స్టైలిష్ లుక్, మాస్ డైలాగ్స్, ఎమోషనల్ టచ్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కూడా మెగా ఫ్యాన్స్‌కు పండుగలా మారింది. ఈ సినిమాతో పాటు మెగాస్టార్ తదుపరి ప్రాజెక్ట్ కూడా ఇప్పటికే ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. 'వాల్తేరు వీరయ్య'తో బ్లాక్‌బస్టర్ ఇచ్చిన దర్శకుడు బాబీ తో చిరు తన కెరీర్‌లో 158వ సినిమాలో నటించనున్నారు. బాబీకి ప్రస్తుతం మంచి క్రేజ్ ఉంది. గత సంక్రాంతికి నందమూరి బాలకృష్ణ హీరోగా వచ్చిన 'డాకు మహారాజ్'తో భారీ విజయాన్ని అందుకున్న బాబీ, ఇప్పుడు మరోసారి మెగాస్టార్‌తో మాసివ్ హిట్ కొట్టాలని గట్టిగా ప్లాన్ చేస్తున్నాడనే టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే చిరంజీవి కోసం పవర్‌ఫుల్ స్క్రిప్ట్ సిద్ధం చేసినట్టుగా వార్తలు వచ్చినా, తాజా సమాచారం ప్రకారం కథలో కొన్ని మార్పులు చేసినట్టుగా తెలుస్తోంది. ముందుగా అనుకున్న కథ బాగానే ఉన్నప్పటికీ, దానికి దగ్గరగా ఉండే కథతో ఇటీవలే ఓ సినిమా రావడంతో అదే తరహా కథను రిపీట్ చేయకూడదన్న ఆలోచనతో బాబీ కొత్త కథను సిద్ధం చేస్తున్నారని సమాచారం. అందుకే చిరంజీవిఉబాబీ కాంబోలో రాబోయే సినిమా పూర్తిగా కొత్త కాన్సెప్ట్‌తో, మాస్‌తో పాటు ఎమోషన్ కూడా బలంగా ఉండేలా రూపుదిద్దుకుంటుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. బాబీ ఈ సినిమాను మెగాస్టార్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచేలా డిజైన్ చేస్తున్నాడని టాక్. ఈ ప్రాజెక్ట్‌లో చిరంజీవిని ఇప్పటివరకు చూడని కొత్త షేడ్‌లో చూపించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయట. ఇంకా ఆసక్తికరమైన విషయం ఏంటంటే ఈ సినిమాలో ఒక కీలక పాత్ర కోసం మలయాళ స్టార్ మోహన్ లాల్‌ను తీసుకునే ఆలోచనలో చిత్రబృందం ఉందన్న వార్తలు వినిపిస్తున్నాయి. చిరంజీవిఉమోహన్ లాల్ కాంబినేషన్ మరోసారి తెరపై కనిపిస్తే ప్రేక్షకులకు అది ప్రత్యేక ఆకర్షణగా మారనుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ఇటీవల నందమూరి బాలకృష్ణఉగోపీచంద్ మలినేని కాంబోలో కూడా కథ మారిందన్న వార్తలు వచ్చిన నేపథ్యంలో, ఇప్పుడు చిరంజీవి సినిమా కథలోనూ మార్పులు జరగడం ఇండస్ట్రీలో ఆసక్తికర చర్చకు దారి తీసింది.

# 'లెనిన్' సర్ప్రైజ్ మామూలుగా లేదుగా..




అక్కినేని అఖిల్ నటిస్తున్న 'లెనిన్' సినిమా నుంచి 'వారెవా వారెవా' లిరికల్ సాంగ్ విడుదలైంది. ఎస్. తమన్ స్వరపరిచిన ఈ మెలోడీ పాట సంగీత ప్రియులను ఆకట్టుకుంటోంది. అఖిల్, భాగ్యశ్రీల జంట బాగుంది. ఈ పాటతో పాటు, రిలీజ్ డేట్ ని కూడా మేకర్స్ ప్రకటించారు. సమ్మర్ కానుకగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అక్కినేని అఖిల్ హీరోగా నటిస్తున్న తాజా సినిమా 'లెనిన్'. 'వినరో భాగ్యము విష్ణుకథ' ఫేమ్ మురళీ కిశోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న ఈ సినిమాని అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ కలిసి నిర్మిస్తున్నారు. ఇందులో అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. శరవేగంగా షూటింగ్ జరుపుకొంటున్న ఈ మూవీ నుంచి 'వారెవా వారెవా' అనే లిరికల్ సాంగ్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు."కట్టుకోబోయేటోడికి కళ్లతో మాట్లాడినా వినబడతాది అంట.. ఏంది.. ఇన్నావా.. బంగారం" అంటూ అఖిల్ తో భాగ్యశ్రీ బోర్సే చెప్పడంతో ఈ పాట ప్రారంభమవుతుంది. "హే ఇన్నావా ఇన్నావా.. కన్నెపిల్లేమందో విన్నావా.. వవ్వా వవ్వా వారేవా.. హే ఉన్నావా ఉన్నావా.. భద్రంగా భూమ్మీదే ఉన్నావా.. వవ్వా వవ్వా రేవా వారేవా.." అంటూ సాగిన ఈ సాంగ్ సంగీత ప్రియులను ఆకట్టుకుంటోంది. ఇందులో అఖిల్ - భాగ్యశ్రీ జంట చాలా బాగుంది. ఇద్దరి మధ్య కెమిస్ట్రీ చాలా బాగా కుదిరింది. ఎస్. తమన్ బ్యూటిఫుల్ మెలోడీ ట్యూన్ కంపోజ్ చేశారు. ఈ పాటను సింగర్స్ శ్వేతా మోహన్, జుబిన్ కలిసి ఆలపించారు. గీత రచయిత అనంత శ్రీనివాస్ ఈ గీతానికి సాహిత్యం అందించారు. 'వారెవా వారెవా' సాంగ్ తో పాటుగా 'లెనిన్' సినిమా రిలీజ్ డేట్ ని కూడా మేకర్స్ ప్రకటించారు. సమ్మర్ కానుకగా మే 1న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలిపారు.

# 'వారణాసి' రిలీజ్ డేట్ అదేనా..



సూపర్ స్టార్ మహేష్ బాబు మరియు దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'వారణాసి'పై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. పూర్తి స్థాయి ఐమ్యాక్స్ ఫార్మాట్‌లో రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇటీవల జరిగిన గ్లోబ్ ట్రోటర్ ఈవెంట్‌లో విడుదలైన 'వారణాసి ప్రపంచం' గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా ఈ సినిమాను 2027 ఏప్రిల్‌లో విడుదల చేయాలనే టాక్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు మరియు దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ ప్రాజెక్ట్ ' వారణాసి 'పై అంచనాలు రోజురోజుకీ ఆకాశాన్ని తాకుతున్నాయి. భారతీయ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో రాజమౌళి ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. పూర్తిస్థాయి ఐమ్యాక్స్ ఫార్మాట్‌లో రూపొందుతున్న ఈ విజువల్ వండర్‌కు సంగీతం ఎం.ఎం. కీరవాణి అందిస్తుండగా, కథను విజయేంద్ర ప్రసాద్ సిద్ధం చేశారు. ఈ చిత్రంలో గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తుండగా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. దుర్గ ఆర్ట్స్, షోయింగ్ బిజినెస్ బ్యానర్లపై డా. కె.ఎల్. నారాయణ, ఎస్.ఎస్. కార్తికేయ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో నిర్వహించిన 'గ్లోబ్ ట్రోటర్' ఈవెంట్‌తో 'వారణాసి' హైప్ మరో మెట్టు పెరిగింది. ఈ ఈవెంట్‌లో విడుదలైన మహేష్ బాబు ఫస్ట్ లుక్, అలాగే 'వారణాసి ప్రపంచం' పేరుతో విడుదల చేసిన గ్లింప్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. విజువల్స్‌లో కనిపించిన మైథాలజీ, అడ్వెంచర్, ఎమోషన్ మేళవింపు రాజమౌళి మార్క్‌ను మరోసారి స్పష్టంగా చూపించింది. ముఖ్యంగా అంతర్జాతీయ స్థాయి విజువల్ టోన్, ప్రపంచ స్థాయి నిర్మాణ విలువలు ఈ సినిమాను పాన్ వరల్డ్ ప్రాజెక్ట్‌గా నిలబెడతాయన్న నమ్మకాన్ని అభిమానుల్లో పెంచాయి. సోషల్ మీడియాలో ఈ గ్లింప్స్‌కు మిలియన్ల వ్యూస్ రావడం, విదేశీ సినీ ప్రేక్షకులు కూడా స్పందించడం విశేషంగా మారింది.



# మరో కోలీవుడ్ డైరెక్టర్‌ని లైన్లో పెట్టిన అల్లు అర్జున్..



స్టార్ హీరో అల్లు అర్జున్ అట్లీ దర్శకత్వంలో నటిస్తున్న భారీ సైన్స్ ఫిక్షన్ చిత్రం ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. ఈ సినిమా ఆగస్టు నాటికి పూర్తయ్యే అవకాశముందని సమాచారం. ఇదే సమయంలో అల్లు అర్జున్ తదుపరి సినిమా గురించి ఆసక్తికర వార్తలు వినిపిస్తున్నాయి. గ్యాంగ్‌స్టర్, మాఫియా నేపథ్య కథలకు పేరుగాంచిన దర్శకుడు లోకేశ్ కనగరాజ్తో బన్నీ సినిమా దాదాపుగా ఖరారైనట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. సంక్రాంతి తర్వాత లోకేశ్ రెక్కీ పనులు ప్రారంభించనున్నారని టాక్. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించే అవకాశముందని సమాచారం. స్టార్ హీరో అల్లు అర్జున్ కథానాయకుడిగా దర్శకుడు అట్లీ తెరకెక్కిస్తున్న భారీ సైన్స్ ఫిక్షన్ చిత్రం టాలీవుడ్‌లోనే కాదు పాన్ ఇండియా స్థాయిలోనూ భారీ ఆసక్తిని రేపుతోంది. ఇప్పటికే యాభై శాతానికి పైగా షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా ఈ ఏడాది దసరా బరిలో నిలపాలని మేకర్స్ ప్రయత్నిస్తున్నారు. భారీ బడ్జెట్, అంతర్జాతీయ స్థాయి టెక్నికల్ వాల్యూస్, బన్నీ మాస్ ఇమేజ్‌కు కొత్త డైమెన్షన్ ఇచ్చే కథతో ఈ ప్రాజెక్ట్ రూపొందుతోందన్న టాక్ అభిమానుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. అట్లీ గత చిత్రాల ట్రాక్ రికార్డు దృష్ట్యా, బన్నీతో ఆయన చేస్తున్న ఈ సినిమా ఓ విజువల్ వండర్‌గా నిలుస్తుందనే అంచనాలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ సినిమా తర్వాత అల్లు అర్జున్ తదుపరి ప్రాజెక్ట్ ఏమిటన్నదే ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం గ్యాంగ్‌స్టర్, మాఫియా నేపథ్య కథలను తనదైన స్టైల్‌లో తెరకెక్కించడంలో పేరున్న దర్శకుడు లోకేశ్ కనగరాజ్ తో బన్నీ సినిమా దాదాపుగా ఖరారైనట్లు తెలుస్తోంది. సంక్రాంతి తర్వాత లోకేశ్ కనగరాజ్ సినిమా కోసం లొకేషన్ రెక్కీ ప్రారంభించనున్నారని, ఆ తర్వాత హైదరాబాద్‌లో ప్రత్యేకంగా పూర్తి స్థాయి కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నారని సమాచారం. అల్లుఅర్జున్ఉఅట్లీ సినిమా ఆగస్టు నాటికి షూటింగ్ పూర్తి చేసుకుంటే, వెంటనే లోకేశ్ సినిమాకు బన్నీ జాయిన్ అవుతారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటివరకు లోకేశ్ తెరకెక్కించిన సినిమాలు రియలిస్టిక్ టోన్‌తో ఉండటంతో బన్నీ కోసం ఆయన ఎలాంటి పవర్‌ఫుల్ కథ సిద్ధం చేశారన్నది ఆసక్తికరంగా మారింది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇటీవల పవన్ కళ్యాణ్, లోకేష్ కనగరాజ్ కాంబోలో మూవీ రానున్నట్లు వార్తలొచ్చినా దానిపై ఎలాంటి అప్‌డేట్ లేదు. ఇక అల్లు అర్జున్ఉఅట్లీ సినిమా విషయానికి వస్తే ఈ చిత్రానికి సంబంధించిన ఓటీటీ డీల్ వార్తలు సినీ వర్గాల్లో సంచలనం సృష్టిస్తున్నాయి. ఈ సినిమా డిజిటల్ హక్కుల కోసం ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ భారీ మొత్తాన్ని ఆఫర్ చేసినట్లు ప్రచారం సాగుతోంది. కోలీవుడ్ వర్గాల సమాచారం ప్రకారం, ఈ డీల్ విలువ ఏకంగా 600 కోట్ల రూపాయల వరకు ఉండొచ్చని టాక్. ఒక సినిమా డిజిటల్ హక్కులకు ఇంత భారీ మొత్తం ఆఫర్ చేయడం భారతీయ సినీ చరిత్రలోనే అరుదైన విషయంగా చెప్పుకుంటున్నారు. ఇదిలా ఉండగా, తన తాజా చిత్రం 'కూలీ'పై వచ్చిన విమర్శలపై దర్శకుడు లోకేశ్ కనగరాజ్ ఇటీవల స్పందించారు. ఈ సినిమాపై వచ్చిన వేల సంఖ్యలో విమర్శలను తాను గమనించానని, ప్రేక్షకులు ఎక్కడ అసంతృప్తి వ్యక్తం చేశారో, ఏ అంశాలు ఆశించిన స్థాయిలో పనిచేయలేదో లోతుగా విశ్లేషించుకున్నానని ఆయన తెలిపారు. తన తదుపరి సినిమాల్లో ఇలాంటి పొరపాట్లు మళ్లీ జరగకుండా కచ్చితంగా సరిదిద్దుకుంటానని స్పష్టం చేశారు. అలాగే 'కూలీ' భారీ వసూళ్లు సాధించడానికి ప్రధాన కారణం సూపర్ స్టార్ రజనీకాంత్‌పై ప్రేక్షకులకు ఉన్న అపారమైన ప్రేమేనని లోకేశ్ ఓపెన్‌గా అంగీకరించారు.



# నటి రాశీకి క్షమాపణలు చెప్పిన అనసూయ

నటి రాశికి యాంకర్ అనసూయ క్షమాపణలు చెప్పారు. మూడేళ్ల క్రితం ఒక షోలో రాశి పేరుతో డబుల్ మీనింగ్ డైలాగ్ చెప్పించారని, అప్పట్లో తన శక్తి చాలలేదని, ఇప్పుడు తన తప్పును ఒప్పుకుంటున్నానని అనసూయ తెలిపారు. ఆ సంఘటనకు దర్శక రచయితలు క్షమాపణ చెప్పినా చెప్పకపోయినా, తన బాధ్యతగా క్షమాపణ చెబుతున్నానని, మహిళల భద్రతపై గట్టిగా మాట్లాడుతున్నానని పేర్కొన్నారు. ' రాశి గారి ఫలాలు ' కామెంట్స్ పై నటి రాశి తీవ్రంగా స్పందించిన సంగతి తెలిసిందే. పేరు ఎత్తకుండానే యాంకర్ అనసూయ భరద్వాజ్ కి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో రాశీకి నటి అనసూయ క్షమాపణలు చెప్పారు. మూడేళ్ల క్రితం ఓ షోలో తెలుగు సరిగ్గా రానితనంపై చేసిన స్కిట్‌లో తనతో డబుల్ మీనింగ్ డైలాగ్ చెప్పించారని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ వ్యాఖ్యలు రాయించి, డైరెక్ట్ చేసిన వ్యక్తిని ఆ రోజునే నిలదీయాల్సి ఉండగా.. ఆ టైమ్‌కి తన శక్తి సరిపోలేదన్నారు. మనుషులు మారుతారని, ఆ షో విడిచి పెట్టాక తనలో మార్పును గమనించాలని కోరారు."డియర్ రాశి గారు, మీకు నా హృదయపూర్వక క్షమాపణలు. మూడు సంవత్సరాల క్రితం నేను చేసిన ఒక షోలో "తెలుగు సరిగ్గా రానితనం"పై చేసిన స్కిట్ లో మీ పేరును ఉపయోగించి నా నోటి నుంచి డబల్ మీనింగ్ డైలాగ్ చెప్పించడం జరిగింది. ఇది రాయించి డైరెక్ట్ చేసిన వ్యక్తుల్ని నేను ఆ రోజే నిలదీసి అడిగి ఉండాల్సింది కానీ అప్పటికి నాకు ఉన్నటువంటి శక్తి అందుకు సహకరించలేదు. అది పొరపాటే.. ప్లీజ్ నా క్షమాపణలను అంగీకరించండి" "వెనక్కి వెళ్లి ఇప్పుడు నేను దాన్ని సరిదిద్దలేను. కానీ మనుషులు మారతారు. అలాంటి మాటలని ఖండించడం దగ్గర నుంచి ఆ షో విడిచి పెట్టడం వరకు నాలోని ఆ మార్పు మీరు గమనించవచ్చు. ఈరోజు మహిళలందరి భద్రత గురించి గట్టిగా మాట్లాడుతున్న నాకు వ్యతిరేకంగా, అప్పటి ఆ మాటలు తీసి హేట్ క్యాంపెయిన్ నడిపిస్తున్నారు. నన్ను షేమ్ చేయడానికి చేస్తున్న ఈ కథనాలు మీకు ఎంత ఇబ్బందికరంగా ఉన్నాయో ఊహించగలను. ఆ కార్యక్రమం దర్శక రచయిత నిర్మాతలు మీకు క్షమాపణలు చెప్పినా చెప్పకపోయినా, నా బాధ్యతగా నా తప్పుని అంగీకరిస్తూ మీకు క్షమాపణ చెప్తున్నాను. స్త్రీల శరీరాలపై వస్తున్న కథనాలను నేను గతంలో కంటే బలంగా ప్రశ్నిస్తున్నాను. మీరు అర్థం చేసుకుని మీ మద్దతు ఇస్తారని ఆశిస్తున్నాను. మీకు అంతా మంచి జరగాలని కోరుకుంటున్నాను మేడమ్" అని అనసూయ తన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది.



Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com